RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 281 మంగళవారం, నవంబర్ 03, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

హైదరాబాద్‌ను పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా

తీర్చిదిద్దడమే లక్ష్యం

: సీఎం రేవంత్



హైదరాబాద్ : హైదరాబాద్‌ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భాగ్యనగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరగాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ (సోమవారం) మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాల తరలింపులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే, గ్రీన్ ట్యాంకర్ల ద్వారా
శుద్ధి చేసిన నీటి సరఫరాను విస్తరించాలని సూచించారు.

తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు

ఉచిత ఏఐ, క్లౌడ్ శిక్షణ

: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, నవంబర్ 2: తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ అందించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ ఇనిషియేటివ్'లో భాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి, కళాశాలలకు, విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేదని.. రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కళాశాలల్లో శిక్షణ అందిస్తామని వెల్లడించారు.విద్యార్థులకు ఏఐ, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకూ ప్రత్యేక కోర్సులను అందుబాటులో ఉంటాయన్నారు. తద్వారా ఏడాది పాటు 900కు పైగా డిజిటల్ కోర్సులను విద్యార్థులు ఉచితంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్లోబల్ సర్టిఫికేషన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు డిస్కౌంట్ వోచర్లు అందిస్తామన్నారు.

మోదీ గద్దె దిగక తప్పదు

: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ ర్యాలీలో ఘాటువ్యాఖ్యలు!

ఢిల్లీ: ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన 'ఓట్ బచావో-దేశ్ బచావో' ర్యాలీకి ముందు తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. ఆదివారం ఉదయం అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాంలీలా మైదానంలో కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటున్న దీక్షతో నరేంద్ర మోదీ గద్దె కూలక తప్పదు. ఆయన గుజరాత్‌కు వెళ్లక తప్పదు అన్నారు. రాష్ట్రం నుంచి 15 వేల మందిని ఢిల్లీకి తీసుకురావాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించారని, కానీ రైల్వే శాఖ చివరి నిమిషం వరకు రైళ్లు ఇస్తామని చెప్పి మాట తప్పిందని సీఎం విమర్శించారు. రైళ్లను ఆపగలిగారు కానీ తెలంగాణ



నుంచి వచ్చి ఢిల్లీలో కదం తొక్కిన వేల మందిని ఆపగలిగారా? ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌లు మన సంకల్పాన్ని అడ్డుకోగలిగారా? అంటూ ప్రశ్నించారు.తెలంగాణ బలం, గళం ముందు వారు తలవంచక తప్పలేదు అని ఆయన అన్నారు.రాముడికి తోడుగా వానర సైన్యం లంకపై కదం తొక్కినట్లే తెలంగాణ సైన్యం రావణుడైన నరేంద్ర మోదీని ఓడించడానికి ఢిల్లీకి వచ్చిందని సీఎం ఉపమానం ఇచ్చారు. ఇక విజయం సాధించేవరకు విశ్రమించబోము అని ఆయన ఘాటుగా చెప్పారు. నవంబర్ 2న హైదరాబాద్‌కు రాబోయే అమిత్ షాకు గుండెలు అదిరేలా నినాదాలు వినిపించాలని కార్యకర్తలను కోరారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంచేశారు.

తెలంగాణలో కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం..

మహా పాదయాత్రలో అమిత్ షా

హైదరాబాద్, నవంబర్ 2: 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం - అరాచకవాదాన్ని అంతం చేద్దాం' పేరిట బీజేపీ నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొని ఆ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. తెలంగాణలో కాషాయ పార్టీని అధికారంలోకి తీసుకురావాలంటే తనతోపాటే నినాదాలు చేయాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం అమిత్ షా బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించేద్దామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడి, ఇక్కడి అరాచకశక్తులను తుదముట్టిద్దామని చెప్పారు. త్వరలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతోందని కేంద్ర హోంమంత్రి ధీమా వ్యక్తం చేశారు.అనంతరం అమిత్ షా కాంగ్రెస్ పార్టీ పై మండిపడ్డారు. ఢిల్లీలో ఆ పార్టీ నిర్వహించింది ఓట్ బచావో ర్యాలీ కాదని, అది చొరబాటుదారులను కాపాడే ప్రయత్నమని ఆయన విమర్శించారు. 'రాహుల్ గాంధీ కూడా ఒక చొర



బాటుదారుడు. కాంగ్రెస్.. చొరబాటుదారులను ఓటు బ్యాంక్‌గా చూస్తోంది. చొరబాటదారుల ఓట్లు తొలగించొద్దా? ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉంటే తొలగించాలా.. వద్దా?'అని ప్రశ్నించారు. దొంగ ఓట్లు తొలగిస్తుంటే రాహుల్‌కు కడుపుమండుతోందని ధ్వజమెత్తారు.సర్ ప్రక్రియను ఆపాలని కాంగ్రెస్ అండ్ కంపెనీ కుట్ర చేస్తోందని, 13 కోట్ల ఓట్లు తొలగించారని రాహుల్ అబద్ధాలు చెబుతున్నారని అమిత్ షా ఆరోపించారు. 'సర్ జరగకముందూ అనేక ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. సర్ కారణంగానే మేం అధికారంలోకి వచ్చామని రాహుల్ అంటున్నారు. మరి రాహుల్ ఎంపీ అయింది కూడా సర్ వల్లేనా' అంటూ కేంద్ర హోంమంత్రి చురకలంటించారు. జీవితంలో రాహుల్ ప్రధాని కాలేరని, మాక్ పార్లమెంట్‌లో ప్రధాని సీట్‌లో కూర్చొని సంబరపడాల్సిందేనని ఎద్దేవా చేశారు. తాము సర్‌పై చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీకి సవాలు విసిరారు. ఈవీఎంలతోనే కేంద్రంలో బీజేపీ గెలిచిందనుకుంటే, తెలంగాణలో రేవంత్ ఎలా గెలిచారని అమిత్ షా ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా చొరబాటుదారులకు ఓటు దక్కనివ్వబోమని నొక్కి చెప్పారు. 'ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వెంటిలేటర్‌పై ఉంది. అలాంటి పార్టీ మోదీని అడ్డుకుంటుందా? కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ కాపాడలేరు'అని పేర్కొన్నారు.
'తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు.

అమిత్ షా.. తెలంగాణకు ఇచ్చిన నిధులెన్ని?

: మంత్రి పొన్నం సూటి ప్రశ్న

హైదరాబాద్: నగరంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికే పరిమితమైందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్‌పై అనేక ఆరోపణలు చేసిన అమిత్ షా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన హామీలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులెన్ని, రాష్ట్రం నుంచి వసూలు చేస్తున్న పన్నులెన్నో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై తాము చర్చకు సిద్ధమని, బీజేపీ ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు నెలవారీ పింఛన్లు, ఉచిత విద్యుత్, ప్రతి ఇంటికి రూ.15 లక్షలు ఇస్తామన్న హామీ ఏమైందని కేంద్ర హోంమంత్రిని ప్రశ్నించారు. పెట్రోల్ ధరను రూ.50కి తగ్గిస్తామన్న హామీ గుర్తులేదా? అంటూ నిలదీశారు.ఈ సందర్భంగా తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరవు దృష్ట్యా కేంద్రం తక్షణమే సహాయం చేయాలని మంత్రి పొన్నం



డిమాండ్ చేశారు. దేశంలో 12 ఏళ్ల పాలనలో బీజేపీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించిందని పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ మాత్రం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. విదేశీయుల ఓట్లు తొలగించామని బీజేపీ నేతలు చెబుతున్నారని, అయితే ఎంతమందిని దేశం నుంచి పంపించారో చెప్పాలని అమిత్ షాను డిమాండ్ చేశారు. చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి పొన్నం సవాల్ విసిరారు.
అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఓట్లను తొలగించడంపైనే కాంగ్రెస్ ప్రశ్నిస్తోందని మంత్రి చెప్పుకొచ్చారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యాలయాల నుంచే ఓట్ల తొలగింపు ఫారాల పంపిణీ జరుగుతోందని ఆరోపించారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా పాలనలో అంబానీ, అదానీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని విమర్శించారు. దేశంలో మోదీ, అమిత్ షా ట్యాక్స్ నడుస్తోందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో అమిత్ షా పర్యటన పూర్తిగా
విఫలమైందని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు.

ఈనెల 11 నుంచి బస్సుయాత్ర..

భారీ బహిరంగ సభ




హైదరాబాద్, నవంబర్ 2:రేవంత్ రెడ్డి సర్కార్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ కీలక కార్యక్రమాలకు సిద్ధమవుతోంది. పా ర్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నవంబర్ 11 నుంచి బస్సు యాత్ర చేపట్టనున్నారు. మేడిగడ్డ నుంచి మొదలయ్యే ఈ యాత్ర గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగనుంది. రైతులకు ఎదురవుతున్న సాగునీటి ఇబ్బందులు, తాగునీరు, విద్యుత్ సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ భావిస్తోంది. ఇక నవంబర్ 29న దీక్షా దివస్ సందర్భంగా 50 వేల మందితో భారీ సభ నిర్వహించాలని ప్రణాళిక రూపొందిం చింది. తెలంగాణలో రాజకీయ కార్యకలాపాలు ఊపందుకుంటున్న వేళ బీఆర్ఎస్ ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో నవంబర్ 11వ తేదీ నుంచి బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించింది. గోదావరి జలాలు, సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధాన అంశాలుగా తీసుకుని ఈ యాత్ర సాగనుంది. మరోవైపు.. తెలంగాణ ఉద్యమంలోని కీలక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29వ తేదీన భారీ బహిరంగ సభ పార్టీ నాయ చేస్తున్నారు.

28 జిల్లాల జెడ్పీ స్థానాలు కూటమికే దక్కాలి..

నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి, నవంబర్ 2: కూటమి పార్టీల ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ప్రశాంతంగా జరుగుతోన్న ఎన్నికలను చెడగొట్టాలని పులివెందులలో ప్రయత్నించారని విమర్శించారు. హింస సృష్టించాలని కూటమి పార్టీలను కవ్వించినా... సంయమనం పాటించారన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమని సీఎం వెల్లడించారు. 28 జిల్లాల జెడ్పీ స్థానాలను కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని... ఆ మేరకు జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలన్నారు. అలాగే ప్రతి మండలంలోనూ



కూటమి జెండాలు రెపరెపలాడాలని.. ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని... ప్రతి ఇంటికీ సంక్షేమం అందించామన్నారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు.
కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని... కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలని చంద్రబాబు సూచించారు. కేంద్ర - రాష్ట్రాల తోపాటు... స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికలపై తాను, పవన్ కల్యాణ్, మాధవ్ చర్చించుకుంటున్నామని తెలిపారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు.'మన ఓట్లు మనం వేయించుకునేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఓ పక్క స్థానిక ఎన్నికల హడావుడి ఉండగానే.. ఆర్నబ్ తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాం. ఆర్నబ్ తుఫాన్‌లో పెద్ద ఎత్తున విద్యుత్ స్తంభాలు కూలిపోయి.. విద్యుత్ వ్యవస్థ ఇబ్బందుల్లో పడింది.

డెమోక్రాట్లు గెలిస్తే నా పవర్ చూపిస్తా..

ప్రత్యర్థులకు ట్రంప్ స్ట్రాంగ్ మెసేజ్!



అమెరికా : వచ్చే మధ్యంతర ఎన్నికల్లో ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ గనుక కాంగ్రెస్‌లోని ఏదైనా ఒక సభలో లేదా రెండింటిలోనూ మెజార్టీ సాధిస్తే తాను 'మిస్టర్ వీటో'గా మా రతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. డెమోక్రాట్లు తీసుకొచ్చే బిల్లులను తన వీటో అధికారంతో తిరస్కరిస్తూ.. వారిని చర్చల వేదికపైకి తెచ్చి ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఈ వ్యూహాన్ని ఉపయోగిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు.'పాడ్ ఫోర్స్ వన్' పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో డొనాల్డ్ ట్రంప్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. డెమోక్రాట్ల చేతికి కాంగ్రెస్ అధికారాలు వెళ్తే దేశ ప్రగతిని దెబ్బతీసే అవకాశం ఉందని, అందుకే తాను వీటో అధికారాలను వరుసగా ఉపయోగిస్తానని చెప్పారు. ఒకవేళ డెమోక్రాట్లు గెలిస్తే తాను 'మిస్టర్ వీటో'గా మారతానని, వారు పంపే ప్రతి బిల్లును తిరస్కరిస్తూ పోతానని డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఒకటి లేదా రెండు నెలల పాటు వారు తీసుకొచ్చే బిల్లులన్నీ తిరస్కరణకు గురయ్యాక.. సమయం వృథా అవుతుందని గుర్తించి వారే తన వద్దకు వచ్చి ఒప్పందం కుదుర్చుకుంటారని, గతంలోనూ ఇలాంటి ఒప్పందాలు జరిగాయని ట్రంప్ వివరించారు.మూడోసారి అధ్యక్ష పోటీపై స్పష్టత(ఇదే ఇంటర్వ్యూలో సమాధానమిచ్చారు.

కుంగ్‌ఫూతో సంపూర్ణ ఆరోగ్యం, ఆత్మరక్షణ.

- ఆరోగ్యకరమైన జీవితం కోసం కుంగ్‌ఫూ సాధన చేయాలి...
- కుంగ్‌ఫూ మాస్టర్ మాస్టర్ రమేష్

చౌదరి గూడ, నవంబర్ 03 (తెలంగాణ డైలీ న్యూస్) :

కుంగ్‌ఫూ కేవలం ఒక యుద్ధ విద్య మాత్రమే కాదు.. ఇది మన శరీరానికి, మనసుకు సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే అద్భుతమైన వ్యాయామం అని ప్రముఖ కుంగ్‌ఫూ మాస్టర్ రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడ మండలం పెద్దవెల్కిచర్ల గ్రామానికి చెందిన రమేష్ తెలిపారు. క్రమం తప్ప కుండా సరైన శిక్షణ తీసుకుంటే కుంగ్‌ఫూ ద్వారా లెక్కలేనన్ని ప్రయోజనాలు పొందవచ్చని ఆయన వివరించారు. కుంగ్‌ఫూ వల్ల శరీరంలోని కండరాలు బలంగా, శక్తివంతంగా తయారవుతాయని, చేతులు, కాళ్లు, నడుము కండరాల ఫ్లెక్సిబిలిటీ విపరీతంగా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఫోటోలో చూపించిన విధంగా కుంగ్‌ఫూలో పైకిక్స్ చేయడం వల్ల కాళ్ల కండరాలు సాగి, అత్యంత ఎత్తుగా కాళు ఎత్తగల సామర్థ్యం సొంతమవుతుంద ని తెలిపారు. శరీర సమతుల్యత మెరుగుపడి, ఎలాంటి భంగిమలోనైనా స్థిరంగా



నిలబడే శక్తి వస్తుందని, ఎటువంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురైనా ఆపద సమయంలో మనల్ని మనం రక్షించుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. నిత్యం చేసే ఈ శారీరక శ్రమ గుండె ఆరోగ్యానికి, రక్త ప్రసరణ మెరుగుపడటానికి ఎంతగానో సహాయపడు తుందని, మనసును ప్రశాంతంగా ఉంచు తూ ఏ పనిపైనైనా దృష్టిని కేంద్రీకరించే శక్తిని ఇస్తుందని తెలిపారు. ప్రతిరోజూ సాధన చేయడం వల్ల ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరుగుతాయని, జీవితంలో సమయ పాలన, పట్టుదల వంటి మంచి లక్షణాలు అలవడతాయని చెప్పారు. రిఫ్లెక్సెస్ మెరుగుపడి వేగంగా కదలడం, శరీరంలోని అవయవాల మధ్య సమన్వయం అద్భు తంగా పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కుంగ్‌ఫూ లేదా ఏదైనా శారీరక వ్యాయా మాన్ని భాగం చేసుకుంటే ఆరోగ్యకరమైన, ఉత్సాహభరితమైన జీవితాన్ని గడపవచ్చని మాస్టర్ రమేష్ పిలుపునిచ్చారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదును సద్వినియోగం చేసుకోవాలి:

- మహమ్మద్ ఇలియాస్



దోమ, నవంబర్ 03 (తెలంగాణ డైలీ న్యూస్) :

మహబూబ్ నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా కొత్తగా రూపొందుతున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా దోమ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ ఇలియాస్ కోరారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదుకు 01 నవంబర్ 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు, అలాగే గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడా తప్పనిసరిగా ఫారం-18 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. ?ఓటు హక్కు నమోదుకు చివరి తేదీ నవంబర్ 06, 2026 అని ఆయన గుర్తుచేశారు. పట్టభద్రులందరూ గడువులోగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని, తమ ప్రజాస్వామ్య హక్కును పరిరక్షించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎండిన వరి పంటలను పరిశీలించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,


నవాబ్ పేట, నవంబర్ 03 (తెలంగాణ డైలీ న్యూస్) :

మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట మండలం అమ్మాపూర్ గ్రామంలో నీరు అందక ఎండిపోయిన వరి పంటలను మం గళవారం మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పొలాల్లోకి వెళ్లి ఎండిపోయిన చేలను చూసిన వారు, స్థానిక రైతులతో మా ట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భ ంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... వర్షాభావ పరిస్థి తులతో పాటు విద్యుత్ కోతలు, మోటార్లు మరియు ట్రాన్స్ ఫార్మ ర్లు కాలిపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతం చేశామని, ప్రాజె క్టును త్వరితగతిన పూర్తి చేసి ఉంటే కరివెన వరకు నీరు చేరి పం టలు ఎండకుండా ఉండేవని పేర్కొన్నారు. ఎల్ నినో కా రణాల వల్ల కాకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్ప డిందని విమర్శించారు. అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతు లకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, అలాగే నవాబ్ పేట, మిడ్జిల్ మండలాలను కరువు మండలాలుగా గుర్తించాల్సిన అవ సరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో పలువురు బీఆర్ఎస్ నాయకులు, గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.



పరిగిలో ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు.

- స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు - మాజీ ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి



పరిగి, నవంబర్ 03 (తెలంగాణ డైలీ న్యూస్) :

బీఆర్ఎస్ నాయకులు ఎదిరే కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ బ్రహ్మోత్సవాలు పరిగి పట్టణంలో ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేశ్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి మాట్లాడుతూ... పరిగి పట్టణంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరగడం సంతోషదాయకమని తెలిపారు. స్వామివారి కృపాకటాక్షాలతో పరిగి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకు లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, పరిగి మండల బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

నిబంధనలు పట్టించుకోరు..

అధికారులంటే లెక్కలేదు.

- సీజ్ చేసినా ఆగలేదు.. రోడ్డు కాంట్రాక్టర్ ఆగడాలు
- అక్రమ తవ్వకాలపై స్థానికుల ఆగ్రహం...
- అనంతరెడ్డిపల్లిలో జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు..

దోమ, నవంబర్ 03 (తెలంగాణ డైలీ న్యూస్) :

రోడ్డు పనుల పేరుతో అక్రమ మట్టి, తవ్వకాలకు తెరలేపిన సదరు కాంట్రాక్టర్ అధికారుల ఆదేశాలను సైతం గాలికి వదిల ేస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు ఇటీవల పోలీసులు అధి కారులు తవ్వకాల స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి సీజ్ చేశారు.అయినప్పటికీ, కాంట్రాక్టర్ తన పంథాను మార్చుకో కుండా రాత్రి పగలు అనే తేడా లేకుండా భారీ యంత్రాలతో తవ్వకాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. అధికారుల హెచ్చ రికలను కూడా ఏమాత్రం లెక్కచేయని ఈ ఘటన వికారాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. దోమ మండలం అనంతరెడ్డిపల్లి పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ అక్రమ మట్టి దందా యథేచ్ఛగా సాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకపో యినా, ప్రభుత్వ భూములను యథేచ్ఛగా తవ్వుకుంటూ పోతు న్నారు. సంబంధిత శాఖల అధికారుల నుంచి ఎలాంటి అధి కారిక ఉత్తర్వులు, మట్టి తవ్వకాలకు అనుమతులు లేనప్పటికీ, ఒక రోడ్డు కాంట్రాక్టర్ నిబంధనలను పూర్తిగా గాలికొదిలేసి తన అక్రమ దందాను కొనసాగిస్తున్నాడు.కొద్ది రోజుల క్రితం ఇదే ప్రాంతంలో జరుగుతున్న అక్రమ తవ్వకాలను గమనించిన మైనింగ్, రెవెన్యూ మరియు పోలీసు అధికారులు రంగప్రవేశం చేశారు. తవ్వకాలను నిలిపివేయించి, ఆ ప్రాంతాన్ని సీజ్ చేశా రు. అంతేకాకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల నుంచి మట్టిని తరలించడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలుంటాయని స్పష్టమైన ఆదేశాలు, హెచ్చరికలు కూడా జారీ చేశారు.అయితే, అధికారుల హెచ్చరికలు, ఆదేశాలను ఆ కాంట్రాక్టర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అధికారుల పేర్లను, చట్టాలను లెక్కచేయని రీతిలో రాత్రింబవళ్లు తేడా లేకుండా మళ్లీ తవ్వకాలు మొదలుపెట్టాడు. పొక్లెయిన్లు, టిప్పర్ల సహాయంతో ప్రభుత్వ భూమిలోని మట్టిని యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుం టున్నాడు.అధికారులు సీజ్ చేసినప్పటికీ, మళ్లీ ఇంత ధైర్యంగా అక్రమ దందా చేస్తుండటం పట్ల స్థానిక ప్రజలు, వ్యవసాయ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఆదేశాల ను ఉల్లంఘిస్తూ ప్రజాధనాన్ని, ప్రభుత్వ ఆస్తు లను కొల్లగొ డుతున్న ఈ రోడ్డు కాంట్రాక్టర్ అహంకార ధోరణిపై గ్రామస్తులు మండిపడుతున్నారు.జిల్లా అధికారులు ఇప్పటికైనా జోక్యం చేసుకుని, నిబంధనలను ఉల్లంఘిస్తున్న సదరు కాంట్రాక్టర్ పై కేవలం నామమాత్రపు చర్యలే కాకుండా, పీడీ యాక్ట్ లేదా క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను రక్షిం చాల్సిన అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.

– అధికారుల తీరుపై తీవ్ర అనుమానాలు

అనంతరెడ్డిపల్లిలో అక్రమ మట్టి తరలింపు నిరంతరాయంగా సాగుతుండటంపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామంలో అక్రమంగా మట్టి తవ్వుతున్నారనే సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి తవ్వకాలను నిలిపివేసి, బాధ్యులపై కేసులు నమోదు చేశారు. అయితే, ఆ మరుసటి రోజే ఎలాంటి భయం లేకుండా మళ్లీ తవ్వకాలు యథేచ్ఛగా ప్రారంభం కావడంతో అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ?పోలీసులు చర్యలు తీసుకున్న మరుసటి రోజే మళ్లీ మట్టి తరలింపు ప్రారంభం కావడం వెనుక అధికారుల అండదండలు ఉన్నాయనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను పక్కనబెట్టి అక్రమార్కులు సాగిస్తున్న ఈ వ్యవహారంలో కొందరు అధికారులు కాసులకు కక్కుర్తిపడి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతు న్నాయి. కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక అసలు మర్మమేమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తరలింపునకు శాశ్వతంగా అడ్డుకట్ట వేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో 'ఆల్ సోల్స్ డే' వేడుకలు



పూడూర్, నవంబర్ 03 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పెద్ద మేడిపల్లిలో గ్రామంలోని శ్మశానవాటికలో సమస్త విశ్వాసుల ఆత్మల పండుగ (ఆల్ సోల్స్ డే) వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి గ్రామం నుండి సుమారు 500 మందికి పైగా ప్రజలు హాజరై, మరణించిన తమ కుటుంబ సభ్యులు, ఆత్మీయుల జ్ఞాపకార్థం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకలు ఎంతో భక్తిపూర్వకంగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ?ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా యేసు, ప్రదీప్, చిన్నతమ్మి, నర్సింహులు, శేషి, సత్యమ్మ కళావతి అందించిన సహకారం, సేవాభావం, అంకితభావం అభినందనీయం అని నిర్వాహకులు పేర్కొన్నారు. ?ఈ వేడుకలకు హాజరై ప్రార్థనల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మరణించిన సమస్త విశ్వాసుల ఆత్మలకు సర్వేశ్వరుడు నిత్యశాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు.

హైదరాబాదీలకు అలర్ట్ -తాగునీటి సరఫరా బంద్!

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రేపటి నుంచి 36 గంటలపాటు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జలమండలి తెలిపింది. ఈ మేరకు వినియోగదారులు ముందస్తుగా అవసరమైన నీటిని నిల్వ చేసుకుని పొదుపుగా వినియోగించాలని విజ్ఞప్తి చేసింది. నవంబర్ 3 ఉదయం 6 గంటల నుంచి నవంబర్ 4 సాయంత్రం 6 గంటల వరకు మరమ్మతు పనుల జరుగనున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు తెలిపింది.36 గంటల పాటు తాగునీటి సరఫరా బంద్‌భాగ్యనగర తాగునీటి అవసరాలు తీరుస్తున్న జంట జలాశయాల్లో ఒకటైన గండిపేట నుంచి తాగునీటి లీకేజీలపై జలమండలి ప్రత్యేక దృష్టి సారించింది. రాతి కాలువ ద్వారా గండిపేట నుంచి 20 ఎంజీడీల నీరు నగరంలోని వివిధ ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా సరఫరా అవుతోంది. వందేళ్లకుపైగా పురాతన కాలువ కావడంతో చాలా చోట్ల లీకేజీల కారణంగా భారీగా నీరు వృథా అవుతోంది.పలుమార్లు నీటి వృథాను అరికట్టేందుకు జలమండలి ప్రయత్నించినప్పటికీ ఎక్కడో ఓ చోట నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. తాజాగా సబ్జా కాలనీ, టోలిచౌకి, మణికొండ ప్రాంతాల వద్ద భారీగా లీకేజీలు ఏర్పడ్డాయి. వాటిని అరికట్టేందుకు జలమండలి మరమ్మతు పనులు చేపట్టనుంది. ఈ కారణంగా రేపటి నుంచి 36 గంటలపాటు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జలమండలి ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయంనవంబర్ 3న ఉదయం 6 గంటల నుంచి నవంబర్ 4 సాయంత్రం 6 గంటల వరకు గండిపేట నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు జలమండలి వెల్లడించింది. సింగూరు, మంజీరా, కృష్ణా, గోదావరి సహా ఇతర జలవనరుల నుంచి తాగునీటి సరఫరా యథాతథంగా కొనసాగుతుందని తెలిపింది. గోషామహల్, కార్వాన్ సర్కిళ్లలోని రెడ్‌హిల్స్, నాంపల్లి, మల్లేపల్లి, సీతారాంబాగ్, గోడేకీ ఖబర్, హిందీనగర్, అసెంబ్లీ, సెక్రటేరియట్, న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్,

విద్యా ప్రమాణాల పెంపునకు సమష్టి కృషి చేయాలి : ఆర్జేడీ సోమిరెడ్డి

ఊట్కూర్ : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు (సమష్టిగా కృషి చేయాలని పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాల కులు సోమిరెడ్డి సూచించారు. సోమవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం చిన్నపోర్ల పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ స్థాయి ఉపాధ్యాయుల సమావేశాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించి, సమావేశం నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. నూతన బోధనా పద్ధతులను తరగతి గదుల్లో అమలు చేస్తూ విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందిం చాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం పాఠశాల విద్యా ప్రమాణాలు, సదుపాయాలను పరిశీలించారు. కాంప్లెక్స్ సమావేశాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ఎంఈఓ మాధవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌ను అభినందించారు.

ప్రజాప్రతినిధుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం...

- పంచాయతీ రాజ్ అధికారిపై వెంకట్ నర్సిములు మండిపాటు
- ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి
- సర్పంచ్‌కు అధికారులు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- అధికారుల ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్థులు





కోస్గి, నవంబర్ 03 (తెలంగాణ డైలి న్యూస్) :

కోస్గి మండలం చెన్నారం గ్రామంలో ఇళ్ల కూల్చివేతల సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ (డిఇ) అంజిరెడ్డి ప్రవర్తించిన తీరుపై బిఆర్ఎస్ పార్టీ కోస్గి మండల బాధ్యులు వెంకట్ నర్సిములు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే... చెన్నారం గ్రామంలో అధికారులు చేపట్టిన ఇళ్ల కూల్చివేత కార్యక్రమం తీవ్ర దుమారం రేపింది. పేద ప్రజలు ఇళ్లు కోల్పోతుండ టంతో, వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని గ్రామానికి చెందిన దళిత సర్పంచ్ కృష్ణ అధికారులను కలిశారు. బాధితులకు సర్దుబాటు చేసుకునేందుకు కనీసం రెండు రోజుల సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

– అధికారి రౌడీయిజంపై నిరసన...

అయితే, ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా పంచాయతీ రాజ్ ఇంజనీర్ అంజిరెడ్డి, సర్పంచ్ కృష్ణ పట్ల అత్యంత అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడారని గ్రామస్థులు ఆరోపించారు. "ఎవడేం చేస్తాడో చేసుకోండి, ఇళ్లను కూల్చేదాకా వదిలేది లేదు" అంటూ బెదిరింపులకు దిగడం దళిత సర్పంచ్‌ను మరియు గ్రామస్థులను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. దళిత సర్పంచ్‌పై అధికారి ప్రదర్శించిన ఈ రౌడీయిజంపై స్థానిక దళితులు, గ్రామస్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

– సర్పంచ్‌కు అండగా వెంకట్ నర్సిములు

ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ బాధ్యులు వెంకట్ నర్సిములు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సర్పంచ్ కృష్ణకు మరియు బాధిత కుటుంబాలకు పూర్తి మద్దతు ప్రకటించారు. అనంతరం అధికారి అంజిరెడ్డి తీరును తీవ్రంగా నిలదీశారు. ఈ సందర్భంగా వెంకట్ నర్సిములు, మాట్లాడుతూ...ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉంది. మేము ఎప్పుడూ అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడలేదు. కానీ దళిత సర్పంచ్‌తో అధికారులు ఇష్టానుసారంగా మాట్లాడటం దురదృష్టకరం. అధికారులు ముందు తమ ప్రవర్తనను మార్చుకోవాలి. ప్రజాప్రతినిధుల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోబోయేది లేదు. దళిత సర్పంచ్‌కు అధికారి అంజిరెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఆయనపై ఉన్నతాధికా రులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

– బాధితులకు న్యాయం చేయాలి..

ఇళ్లు కోల్పోయిన పేద కుటుంబాలు తమ ఆవేదనను వెంకట్ నర్సిములుకు విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలను కేటాయించడంతో పాటు 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మణికంఠ, వెంకటేష్, చెన్నప్ప, బుగ్గప్పలతో పాటు పెద్ద సంఖ్యలో బాధితులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

- మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు..
- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు



పూడూర్, నవంబర్ 03 (తెలంగాణ డైలి న్యూస్) :

సైబర్ మోసాల పట్ల కార్మికులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కలిగించిన పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు, బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, పూడూరు మండలం కడుమూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల కు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టిం అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటు లోకి తీసుకు వచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తు న్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడు తున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

– బాల్య వివాహాలు నేరం

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికి, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

– మత్తు పదార్థాలు హానికరం

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పోరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్ మెంట్, షీ టీం, సభ్యులు సావిత్రి, శోభా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న ఏడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక మంత్రి రైతాంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసారుఏలిలో వస్తుందని వాతావరణ శాఖ కావచ్చు అంతర్జాతీయ సంస్థలు ముందుగానే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ పూర్తిగా నిర్లక్ష్యం వహించిందిపంట ఎండిపోయిన ప్రతి ఎకరాకు 20వేల కష్టపరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేస్తున్నాంకాంగ్రెస్ నాయకులు కర్ణాటక టూర్ వెళ్లి నాలుగు టిఎంసిలు, ఐదు టీఎంసీలు .. టీఎంసీలు ఎక్కడో నీళ్లు ఎక్కడో ఆ నాయకులు కన్నా తెలుసో లేదోకరువు మండలంగా ప్రకటించి చేతులు దులుపుకోవడం కాకుండా రైతు ,కూలీలు కౌలు రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాంఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

నవంబర్ 4న కరువు పీడిత ప్రాంతాలను పరిశీలించడానికి సిపిఐ రాష్ట్ర బృందం రాక జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ ఫయాజ్ వెల్లడి

నాగర్ కర్నూల్ : రాష్ట్రంలో ఏర్పడ్డ తీవ్ర కరువు ప్రాంతాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కరువు పరిశీలన బృందం ఈనెల నాలుగో తేదీన నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించిన ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ నేడిక్కడ వెల్లడించారు నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వం 13 జిల్లాలనే కరువు జిల్లాలుగా ప్రకటించినది కానీ జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి విశాలపై ఒత్తిడి తీసుకొచ్చి కరువు పీడిత ప్రాంతాలలో ప్రత్యేక ప్యాకేజీల ద్వారా ఆదుకునేలా కార్యక్రమాల రూపొందించుకోవడానికి ఈ కరువు పరిశీలన బృందం పర్యటన ఉందని ఫయాజ్ తెలిపారు జిల్లాలో పెద్ద ఎత్తున నీటిపారుదల ప్రాజెక్టులు ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించుకొని ప్రభుత్వాల తీరు వల్ల నేడు జిల్లా కరువు కౌగిలిలో నలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కరువు పరిశీలన బృందంలో సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ ఇతర సిపిఐ రాష్ట్ర నాయకులు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఇతర ప్రజా సంఘాల జిల్లా నాయకులు జిల్లా కార్యవర్గం కౌన్సిల్ సభ్యులందరూ పాల్గొంటారని ఫయాజ్ వివరించారు

విప్లవ అభినందనలతో ఎస్ ఎండి ఫయాజ్ సిపిఐ జిల్లా కార్యదర్శి

ఇందిరమ్మ ఇండ్లపై సర్పంచులకు అధికారులు ఇవ్వాలి



బిజినాపల్లి నవంబర్ 2 ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు సమస్యల పరిష్కారంలో సర్పంచులకు ఎలాంటి అధికారాలు లేవని కేవలం కమిటీ సభ్యులే పితానం చెల్లాయిస్తున్నారు బిజినేపల్లి సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణిలో సర్పంచులకు ఇందిరమ్మ ఇండ్లపై అధికారులు కల్పించాలని ఎంపీడీవో కథలప్పకు వినతి పత్రం సమర్పించారు తాము గెలిచే 11 నెలలు అవుతున్న అధికారులు ఇవ్వలేదని పేర్కొన్నారు


వైభవంగా స్వామివారి అభిషేక వేడుక

బిజినాపల్లి నవంబర్ 2 మంగనూరు శివాలయంలో సోమవారం శ్రీ భ్రమరంభ సామెత మల్లికార్జున స్వామివారికి ఈ భక్తి శ్రద్ధాలతో అభిషేక మహోత్సవం నిర్మించిన నిర్వహించాలి ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు స్వామివారికి పాలాభిషేకం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భజన కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి మధ్యాహ్నం శివాలయంలో వద్ద పల్లకి సేన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అన్న ప్రసాదాలు అందజేశారు నిర్వాహకులు మల్లికార్జున్ కమ్మరి కురుమయ్య పాల్గొన్నారు

నాగర్ కర్నూల్ జిల్లా వాసులు జాగ్రత్త

నాగర్ కర్నూల్/బిజినాపల్లి 2 మురసు తుఫాను ప్రభావంతో నాగర్ కర్నూల్ జిల్లాలో నవంబర్ 23 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ ఏమంత కేశవ్ పాటలు తెలిపారు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు ప్రజలు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు.

బిజినేపల్లి దూడల ఆరోగ్య పరిరక్షణ దేయం.



బిజినేపల్లి : జీవిత బిజినేపల్లి మండల కేంద్రంలోని ప్రధానిగా పశువైద్య కేంద్రంలో ఉచితంగా నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి జీవిత తెలిపారు పశువైద్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో దూడలకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు బిజినేపల్లి గ్రామానికి చెందిన పాడి రైతులు ఈ ఉచిత నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

రైతు సంక్షేమమే మోదీ లక్ష్యం

బిజినాపల్లి నవంబర్ 2 రైతు సంక్షేమమే ప్రధాని మోదీ లక్ష్యమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు రైతు అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు పి యం కిషన్ ఇప్పటివరకు ఈ 24 విడతలుగా 4.47 లక్షల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశారని ఎరువులు సబ్సిడీ కోసం కేంద్ర రూపాయలు 12 లక్షలు కోట్ల వేచి వేచి చూస్తుందని తెలంగాణలో సుమారు 40 లక్షల మందిని కిషన్ క్రెడిట్ కార్డులు ఇచ్చి బ్యాంకుల ద్వారా రూపాలు 50 వేల కోట్లు రుణాలు అందించిందని పేర్కొన్నారు

పట్టభద్రుల ఓటరు నమోదుకు 5 రోజులే గడువు



హైదరాబాద్:మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఓటరు నమోదు ప్రక్రియ ముగియడానికి ఇంకా 5 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తులను (ఫారమ్-18) సమర్పించవచ్చు. ఆదివారం నాటికి ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 9.04 లక్షల దరఖాస్తులు అందాయి. ఇప్పటికే దీనిపై అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరికొన్ని రోజుల్లో గడువు ముగుస్తుండటంతో అర్హత గల వారు అప్లై చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.గణాంకాలు ఇవే!మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో 4.11 లక్షల దరఖాస్తులు రాగా, అందులో 68,657 దరఖాస్తులు తుది ఓటరు జాబితా కోసం అర్హత పొందాయి. 1,672 దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 3,40,788 దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో 4.93 లక్షల దరఖాస్తులు అందగా, 1,39,082 దరఖాస్తులు ఆమోదం పొందాయి. 7,526 తిరస్కరించారు. అలాగే 3,47,022 దరఖాస్తులు ఇంకా పరిశీలన దశలోనే ఉన్నాయి.కొన్ని జిల్లాల్లో మంచి స్పందనఎన్నికల అధికారులు ఇప్పటికే ఈ రెండు నియోజకవర్గాల్లో గ్రాడ్యుయేట్ల ఓటరు నమోదు శాతాన్ని పెంచడంపై, అలాగే దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయడంపై దృష్టి సారించారు. వారు సంబంధిత ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, అలాగే ఇతర నియమిత అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో గ్రాడ్యుయేట్ల ఓటరు నమోదుకు మంచి స్పందన లభిస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో స్పందన అంతంత మాత్రంగానే ఉంది. మరోవైపు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతుండటంతో బూత్ స్థాయి అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు నమోదు దరఖాస్తులపై తగినంత దృష్టి పెట్టడం లేదు.బీఎల్?ఓల అశ్రద్ధఅనేక చోట్ల, దరఖాస్తుదారులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించిన తర్వాత, దరఖాస్తు దారుడు ఉంటున్న చిరునామాను ధ్రువీకరి ంచడానికి బీఎల్‌వో స్వయంగా అక్కడికి వెళ్లాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధన ఎక్కడా పాటించటం లేదు. బీఎల్?వోలు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లడం లేదు. కొన్ని సందర్భాల్లో వారు దరఖాస్తుదారులను తమ ఆధార్ కార్డు, ఫోటోను వాట్సప్ ద్వారా పంపమని అడుగుతున్నారు. లేదంటే ఏదో ఒక నిర్దిష్ట ప్రదేశానికి వచ్చి కలవమని సూచిస్తున్నారు. దీనివల్ల దరఖాస్తుదారులు అసౌకర్యానికి గురవుతున్నారు.ఎమ్మెల్సీ ఓటు నమోదుకు గడువు నవంబర్ 6న ముగుస్తుంది. నవంబర్? 25న ఓటరు ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేస్తారు. ఇక డిసెంబర్? 30 నాటికి తుది ఓటరు జాబితా విడుదలవుతుంది. నియోజకవర్గంపై సెలక్ట్? చేసుకుని ఫారమ్ 18ని ఎంచుకోండి.ఆ తర్వాత మీ గ్రాడ్యుయేట్? నియోజకవర్గాన్ని, అలాగే మీ జిల్లాను ఎంచుకోండి.మీ పేరు, ఇంటి పేరు, తండ్రి/భర్త పేరు, పుట్టిన తేదీ, లింగం వంటి వివరాలను నమోదు చేయండి.అవి నమోదు చేశాక విద్యకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలి. మీరు డిగ్రీ పూర్తి చేసిన యూనివర్సిటీ పేరు, పాస్? అయిన సంవత్సరం నమోదు చేయాలి.ప్రస్తుతం మీరు నివసిస్తున్న ఇంటి నంబర్, వీధి, గ్రామం/ పట్టణం అలాగే జిల్లా వివరాలు నింపండి.ప్రస్తుతం మీకు ఉన్న అసెంబ్లీ నియోజకవర్గం ఓటరు కార్డ్? నంబర్, ఆధార్ నంబర్ వివరాలను ఎంటర్ చేయండి.మీ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో(100 కేబీ), డిగ్రీ సర్టిఫికేట్/మెమో(200 కేబీ) కాపీలను అప్‌లోడ్ చేయండి.నోట్? చేసుకోండి లేదా ప్రింట్ తీసుకోండి. దీని ద్వారా భవిష్యత్తులో మీ అప్లికేషన్ స్టేటస్‌ను ట్రాక్ చేయవచ్చు.

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు.. ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం



హైదరాబాద్, అక్టోబర్ 29: బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నామని తెలిపారు. (గురువారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులతో కలిసి హైదరాబాద్‌తో పాటు వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. రైస్ ఇల్లీగల్ బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.స్టాక్‌కు మించి బియ్యం నిల్వ చేస్తే కేసులు పెడతామని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రైస్ మిల్లర్స్, హోల్ సేలర్స్, రీటైలర్స్‌ను పిలిచి బియ్యం ధరలు తగ్గించాలని చెప్తున్నామని అన్నారు. ధరలు ఎందుకు పెరుగుతున్నాయన్న దానిపై స్టడీ చేస్తున్నామని.. బియ్యం ధరలు తగ్గించని వారిపై కేసులు తప్పవని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. 28 ఎల్ఎమ్‌టీ స్టాక్స్ ఉన్నాయని తెలిపారు. 25 కేజీలకు బదులు 23, 24 కేజీల రైస్ బ్యాగ్‌లను అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని.. అలాంటి వారి ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు.

ఓపీఎస్, సీపీఎస్ కోరుతూ.. ఓయూలో 1500 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ర్యాలీ



హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ సిబ్బంది ఉద్యమిస్తోంది. సుమారు 1500 మంది బోధనేతర సిబ్బంది.. నవంబర్ 4వ తేదీన వర్సిటీలో భారీ ర్యాలీ తీయనున్నారు. వర్సిటీలో శ్రమదోపిడీ జరుగుతోందని నాన్ టీచింగ్ స్టాఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ తన ప్రకటనలో ఆరోపించింది. 2001 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌ను బోధనేతర ఉద్యోగులు వ్యక్తం చేశారు. 2004 తర్వాత నియమితులైన వారికి సీపీఎస్ పెన్షన్ విధానం ఇవ్వాలని కోరుతున్నారు. ఎన్జీవోస్, టెక్నికల్, ఎంప్లాయిస్ అసోసియేషన్లకు సంబంధించిన అన్ని ఇంటర్నల్ నోటిఫికేషన్లు ప్రమోషన్లను భర్తీ చేయాలన్నారు. ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్, సీపీఎస్ విధానాలను అమలు చేయాలని నాన్ టీచింగ్ ఉద్యోగులు కోరుతున్నారు. వర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు వరకు ఉద్యోగులు ర్యాలీ తీయనున్నారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా నకిలీ నోట్లు పట్టివేత - నిందితుడు అరెస్ట్


సికింద్రాబాద్:సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా నకిలీ నోట్లు పట్టుబడిన ఘటన కలకలం రేపింది. జైపూర్ నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రలోని ముంబయికి రైలులో రూ.60 లక్షల విలువైన నకిలీ కరెన్సీ నోట్లను ఓ యువకుడు తరలిస్తున్నాడు. సికింద్రాబాద్‌లోని రైళ్లలో తనిఖీలు చేస్తున్న జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. ఆదివారం సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ స్టేషన్‌లో రైల్వే డీఎస్పీ జావేద్, ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ కేసు వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.రూ. 2.20 లక్షల కమీషన్ ఆశతోరాజస్థాన్ రాష్ట్రంలోని బికానెర్ జిల్లా కల్యాణ్సర్‌కు చెందిన శివరతన్ మహియా (19)కు నకిలీ నోట్ల సరఫరాదారు ఓంప్రకాష్ (25)తో పరిచయం ఏర్పడింది. నకిలీ కరెన్సీని రవాణా చేస్తే రూ. 2.20 లక్షలు ఇస్తానని ఓంప్రకాష్ చెప్పడంతో శివరతన్ ఈ పనికి అంగీకరించాడు.రైలు ప్రయాణంలో



పోలీసుల నిఘాగత నెల 28న జైపూర్ రైల్వే స్టేషన్‌లో రూ.60 లక్షల విలువైన నకిలీ నోట్లను తీసుకుని మైసూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరాడు. గత నెల 30న అర్ధరాత్రి హైదరాబాద్?లోని కాచిగూడకు చేరుకున్నాడు. అనంతరం అక్కడ రాత్రి బస చేశాడు. మరుసటి రోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు.జనరల్ బోగీలో పట్టుబడిన యువకుడుగత నెల 31న మహారాష్ట్రలోని ముంబయికి వెళ్లేందుకు ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కాడు. ఈ క్రమంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు రైళ్లలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. జనరల్ బోగీలో ఉన్న శివరతన్ వద్ద నకిలీ కరెన్సీని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. గతంలో అతడిపై రాజస్థాన్?లో క్రిమినల్? కేసులు ఉన్నట్లుగా ప్రాథమికంగా గుర్తించారు.పరారీలో ప్రధాన సరఫరాదారుపోలీసుల విచారణలో శివరతన్ తన నేరాన్ని అంగీకరించాడు. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా ఉన్న ఓం ప్రకాష్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఓం ప్రకాష్?ను అరెస్టు చేసేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నకిలీ కరెన్సీ వెనుక ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

హైదరాబాద్‌లో కమ్ముకుంటున్న చిమ్మచీకట్లు - ఈ నగరానికి ఏమైంది?

హైదరాబాద్ : కాలనీలు, ముఖ్యమైన? రహదారులు అనే తేడా లేకుండా హైదరాబాద్?లో పలు ప్రాంతాల్లో చిమ్మచీకట్లు నెలకొంటున్నాయి. క్యూర్ (కోర్? అర్బన్ రీజియన్) పరిధిలోని 3 మున్సిపల్ కార్పొరేషన్లలో వీధిలైట్ల నిర్వహణకు సంబంధించిన టెండర్?ను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని మూడు కార్పొరేషన్ల మున్సిపల్ కమిషనర్లే ఈ సమస్యకు ప్రధాన కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు, గంజాయి బ్యాచ్?ల ఆగడాలు, చోరీలు, దారి దోపిడీలు, ఆకతాయిల వేధింపులు వెలుగు చూస్తున్న సమస్యపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' క్షేత్రస్థాయి పరిశీలన కథనం.రెండేళ్లుగా అంధకారమే హైదరా బాద్ నగరంలో 29 మే 2017 నుంచి ఏప్రిల్ 2024 వరకు కాంట్రాక్టులో భాగంగా ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ వీధిలైట్ల నిర్వహణను చూసింది. టెండర్ గడువు పూర్తయ్యాక మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సర్కిళ్ల వారీగా కాంట్రాక్టర్లను నియమించుకుని అధికారులు నిర్వహణ పనులను పర్యవేక్షిస్తున్నారు. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు సమయంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్లను జీహెచ్ఎంసీ తిరిగి వారి మాతృ సంస్థకు పంపింది. సివిల్ ఇంజినీర్లకు అదనపు బాధ్యతగా వీధి లైట్ల నిర్వహణను అప్పగించడంతో వారు వాటిని పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. నిర్వహణ చూడటానికి అవసరమైన పరికరాల



కొనుగోలు చేయడం కూడా నిలిచిపోయింది. ఎందుకు కొనట్లేదని ఇంజినీర్లను వివరణ కోరితే, కొత్త నిర్వహణ ప్రాజెక్టు టెండరు ప్రక్రియ పూర్తయిందని చెబుతున్నారు.గంజాయి ముఠాలుసీతాఫల్‌మండి జంక్షన్? నుంచి ఇఫ్లూ(ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ) మీదుగా తార్నాక, ఓయూ రోడ్లపై ఒక్క లైటూ వెలగట్లేదు. అదే అదనుగా ఇక్కడ యువకులకు గంజాయి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని, తాగిన మత్తులో కొందరు రోడ్లపై వాహనాలు వెళుతున్న క్రమంలో నానా హంగామా చేస్తున్నారంటూ స్థానికులు తీవ్రంగా గగ్గోలు పెడుతున్నారు.బేగంపేట మారిగోల్డ్ హోటల్ నుంచి సత్యం సినిమా టాకీస్ వరకు, బేగంపేట ఫ్లైఓవర్? నుంచి సికింద్రాబాద్ వరకు ప్రధాన రహదారిపై ఏ మాత్రం లైట్లు వెలగట్లేదు. సుచిత్ర హైవేపై దిగి, కాలినడకన డెయిరీఫామ్ రోడ్డుకు వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సి వస్తోంది. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి రోడ్డు అంధకారంగా మారింది.అశోక్‌నగర్, ముషీరాబాద్ ఎక్స్‌రోడ్డు జంక్షన్?, రాంనగర్ రహదారిలో ఆర్నెల్లుగా లైట్లు వెలగట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి మాదాపూర్ వరకు పూర్తిగా చీకటిగా ఉంటోంది. ఆర్టీసీ క్రాస్? రోడ్డు స్టీలు వంతెన, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 బ్రిడ్జి, దుర్గం చెరువు బ్రిడ్జిపైనా చీకటిగానే ఉంటోంది. హిమాయత్‌నగర్-నారాయణగూడ, వైఎంసీఏ గ్రౌండ్-కోఠి, రాణిగంజ్-సికింద్రాబాద్, బషీర్‌బాగ్, బర్కత్‌పురా, చిలకగూడ ఎక్స్‌రోడ్డు నెలల తరబడి చీకటిమయంలోనే ఉన్నాయి.9 వేల ఫిర్యాదులుజీహెచ్?ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్? కార్పొరేషన్ల పరిధిలో వీధి దీపాలపై 9 వేల ఫిర్యాదులు పెండింగులో ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రజావాణి ఎక్స్ 'మైక్యూర్ మొబైల్ యాప్'లో వచ్చే వినతులను కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో టైమర్లు లేకపోవడంతో 24 గంటల పాటు లైట్లు వెలుగుతూనే ఉంటున్నాయి. మాన్యువల్‌గా లైట్లను వెలిగించాల్సిన ప్రాంతాలకు సంబంధించిత లైన్‌మెన్లు వెళ్లడం లేదు.

'రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి'



చండూరు, నవంబర్ 02 : ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్రమైన కరువు ఏర్పడిన నేపథ్యంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరువు యాత్రలో భాగంగా సోమవారం చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను సిపిఐ బృందం పరిశీలించింది. గ్రామంలో సుంకరి లింగయ్య శాంభవి, సుంకరి రాములు పంట పొలంను పరిశీలించిన అనంతరం సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కరువును జాతీయ విపత్తుగా గుర్తించి ప్రజలను, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చండూరు మండలంలో 28 వేల ఎకరాల పైచిలుకు పత్తి, 2 వేల 500 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, అదేవిధంగా బంగారుగడ్డ గ్రామంలో 2,098 ఎకరాల పత్తి పంట సాగు చేయగా వరి పంటను 168 ఎకరాలలో సాగు చేసి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయల పెట్టుబడులుగా పెట్టిన రైతులు పంటలు చేతికందక నష్టాల పాలయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, తీర్పారు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి మాధవని విజయలక్ష్మి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, బండమీది వెంకన్న, గంట రమేష్, ఇరిగి సంజీవ పల్లె శంకరయ్య, మాజీ సర్పంచులు బోయపల్లి జంగయ్య, బోయపల్లి భిక్షమయ్య, జోగు రమేష్, లింగయ్య తలారి ముత్తయ్య పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీ కే-హబ్‌కు వృథా ఖర్చు..! కోట్ల భవనం నిరుపయోగం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 2 :



కాకతీయ యూనివర్సిటీలో కోట్ల రూపాయాలు వెచ్చించి నిర్మించిన కే-హబ్ వృథాగా మారింది. మూడేళ్ల క్రితం ఎంతో ఆర్భాటంగా హడావుడిగా ముగ్గురు మంత్రులు ప్రారంభించి చేతులు దులుపుకున్నారు. కేయూ వీసీ, రిజిస్ట్రార్ కే-హబ్ పేరిట కోట్ల రూపాయాల ధనం వృథాగా ఖర్చు చేశారని విద్యార్థులు మండిపడుతున్నారు. హైదరాబాద్ తర్వాత రెండో నగరమైన కేయూలో కే-హబ్ పేరిట కోట్ల రూపాయాలు కాంట్రాక్టర్, అధికారుల చేబుల్లోకి తప్పా విద్యార్థులకు ఉపయోగపడింది లేదని వాపోతున్నారు.విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడం, యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించడం, ఉపాధి అవకాశాలకు వారిని అనుసంధానం చేయడం వంటి లక్ష్యాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాకతీయ యూనివర్సిటీ కే-హబ్ భవనం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ భవనం ప్రారంభమై మూడేళ్లు గడుస్తున్నా, ఆశించినస్థాయిలో కార్యకలాపాలు ఎందుకు ప్రారంభం కాలేదనే ప్రశ్నలు వర్సిటీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. .? కోట్లాది రూపాయలతో నిర్మించిన భవనం విద్యార్థులకు ఎంతమేరకు ఉంది..? అనే ప్రశ్నలకు వర్సిటీ యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

క్యూర్ పరిధిలో ఊరిస్తున్న అదృష్టం - కొందరు లబ్ధిదారులు వెనక్కి తగ్గడంతో మళ్లీ లాటరీ తీయనున్న అధికారులు

సొంతింటి కలను నిజం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద ఇప్పటికే ఎంతో మంది లబ్ధి పొందారు. అయితే ఈ పథకాన్ని క్యూర్ పరిధిలోనూ అమలు చేయాలని నిర్ణయించింది. దానికి అనుగుణంగానే సన్నాహాలు చేశారు. 'ఇందిరమ్మ ఇళ్ల టవర్స్' కోసం వేలాది దరఖాస్తులు అందాయి. వీటిని పలు దశల్లో పరిశీలించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే ఎంపికైన వారిలో కొందరు ఆర్థిక కారణాలు లేదా ఇతర కారణాల వల్ల వెనక్కి తగ్గారు. దాంతో వారి స్థానంలో మరికొందరిని మళ్లీ లాటరీ తీసి ఎంపిక చేయనున్నారు.తప్పుకున్న లబ్ధిదారులు నిర్మించనున్న ఫ్లాట్ల సంఖ్యకు సరిపడా



లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ, డబ్బు చెల్లించే సమయంలో కొందరు తప్పుకున్నారు. మొదటి దశలో ప్రకటించిన 16 నియోజకవర్గాల్లో ఒకటి-రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్నింటిలోనూ మళ్లీ లాటరీ నిర్వహించాల్సి వచ్చింది. నియోజకవర్గంలో నిర్మించనున్న 480 ఫ్లాట్ల కోసం (సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 140 ఫ్లాట్లు) లబ్ధిదారులను ఎంపిక చేశారు.అంతేకాకుండా ప్రతి నియోజకవర్గానికి గరిష్ఠంగా 120 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసి వెయిటింగ్ లిస్ట్?లో ఉంచారు. ఇలా చేసినప్పటికీ, అనేక నియోజకవర్గాల్లో ఫ్లాట్ల కోసం ఎంపికైన వారు అనర్హులుగా తేలారు. వెయిటింగ్ లిస్టులో ఉన్నవారిని వారి స్థానంలో చేర్చినప్పటికీ, మొత్తం ఫ్లాట్లకు సరిపడా లబ్ధిదారులు లేరు. దీనివల్ల మళ్లీ లాటరీ నిర్వహించడం అనివార్యమైంది.దాదాపు అన్నీ నియోజక వర్గాల్లో లాటరీ లాటరీ ప్రక్రియ మొదలైనప్పుడు, ఖైరతాబాద్ నియోజకవర్గంలో మాత్రమే మళ్లీ లాటరీ అవసరమవుతుందని అధికారులు భావించారు. కానీ, దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఒకవేళ దరఖాస్తుదారుడు తప్పు నియోజకవర్గాన్ని ఎంచుకున్నట్లయితే వారు లాటరీలో గెలిచినప్పటికీ వారిని పరిగణనలోకి తీసుకోరు. ఒకవేళ వారు నిజంగానే అర్హులని తేలితే వారు ప్రస్తుతం ఉంటున్న నియోజకవర్గంలో నిర్మిస్తున్న టవర్లలో ప్రాధాన్యత కల్పించాలని హౌసింగ్ బోర్డు యోచిస్తోంది. మిగిలిన ఫ్లాట్లకు ఈనెల 4న లాటరీ తీయనుండగా ఖైరతాబాద్‌లో లాటరీ ద్వారా కేటాయించాల్సిన ఫ్లాట్లు చాలా ఉన్నట్లు సమాచారం. (ఇన్‌స్టాల్‌మెంట్లు) చెల్లించిన వారి వివరాలను, ఖాళీగా ఉన్న ఫ్లాట్ల వివరాలను అధికారులు సేకరించారు. దీని ఆధారంగా, 4వ తేదీన ఆన్‌లైన్ ద్వారా లాటరీ నిర్వహించనున్నారు.

జనరల్ న్యూస్

మోలినెక్స్‌కు భారీ ధర! ఎవరు ఎంతకు అమ్ముడయ్యారంటే?



కోచిలో జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ (2027 మినీ వేలంలో తొలి రౌండ్లలో పలు కీలక కొనుగోళ్లు జరిగాయి. ముఖ్యంగా యూపీ వారియర్జ్ (భారీ కొనుగోలుతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆస్ట్రేలియా కెప్టెన్, ఎడమచేతి వాటం స్పిన్నర్ సోఫీ మోలినెక్స్ ను రూ. 1.10 కోట్లకు సొంతం చేసుకుంది. ఆమె కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (కూడా పోటీ పడింది.వేలానికి ముందు యూపీ వారియర్జ్ వద్ద రూ. 3.75 కోట్ల భారీ పర్స్ ఉంది. జట్టులో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞురాలైన మోలినెక్స్‌ను దక్కించుకోవడం జట్టుకు కీలక కొనుగోలుగా మారింది. మోలినెక్స్ రూపంలో అంతర్జాతీయ స్థాయి స్పిన్నర్‌ను జట్టులోకి తీసుకొచ్చింది.ఇక భారత బ్యాటర్ కిరణ్ నగ్వారే కూడా భారీ ధర దక్కించుకుంది. ఆమె కోసం ఢిల్లీ క్యాపిటల్స్ , ముంబై ఇండియన్స్ మధ్య పోటీ జరిగింది. చివరకు ఢిల్లీ రూ. 75 లక్షలకు నగ్వారేను సొంతం చేసుకుంది.గుజరాత్ జెయింట్స్ కూడా రెండు కీలక కొనుగోళ్లు చేసింది. వికెట్ కీపర్-బ్యాటర్ జీ. కామలిని (ను రూ. 40 లక్షలకు కొనుగోలు చేసింది. ఐర్లాండ్ ఆల్‌రౌండర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్)కు రూ. 30 లక్షలు చెల్లించింది.యూపీ వారియర్జ్ మరోసారి చురుకుగా వ్యవహరించింది. భారత స్పిన్నర్ స్నేహ్ రాణా ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్రేస్ హారిస్ లను చెరో రూ. 30 లక్షలకు దక్కించుకుంది. తర్వాత సుష్మా వర్మ ను కూడా రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది.కోచిలో జరిగిన ఈ వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ (వీబఎఎఖఅ ×అఎఱుఅం), ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్జ్, గుజరాత్ జెయింట్స్ పాల్గొన్నాయి. వేలానికి ముందు మొత్తం 27 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. సుమారు 150 మంది ఆటగాళ్లు వేలం జాబితాలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది.మొత్తంగా తొలి రౌండ్‌లో యూపీ వారియర్జ్ వ్యూహం ప్రత్యేకంగా నిలిచింది. మోలినెక్స్‌తో పాటు స్నేహ్ రాణా, గ్రేస్ హారిస్, సుష్మా వర్మలను దక్కించుకుంది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ కిరణ్ నగ్వారేను సొంతం చేసుకుంది.అంతర్జాతీయ అనుభవం ఉన్న ఆటగాళ్లకు కూడా ప్రతిసారి భారీ డిమాండ్ ఉండదని ఈ వేలం మరోసారి చూపించింది. అందుబాటులో ఉన్న పర్స్, జట్టులో ఖాళీలు, అవసరాలకు అనుగుణంగా ఫ్రాంచైజీలు తమ

రూ.18 వేల జీతంతో కెరీర్ ప్రారంభం..



ఒకప్పుడు నెలకు రూ. 18,000 జీతంతో తన కెరీర్‌ను ప్రారంభించిన 26 ఏళ్ల అర్జున్ పర్మార్.. ఇప్పుడు సంవత్సరానికి సుమారు రూ. 50 లక్షలు సంపాదిస్తున్నాడు. కేవలం మూడేళ్లలోనే అతని ఆర్థిక ఆస్తులు దాదాపు రూ. 65 నుండి రూ. 75 లక్షలకు పెరిగాయి. ఈ సమయంలో అతను తన ఆదాయాన్ని పెంచుకోవడమే కాకుండా, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, అత్యవసర నిధులు, కుటుంబ బాధ్యతలను సమతుల్యం చేసుకోవడం కూడా నేర్చుకున్నాడు.అయితే అర్జున్ ప్రయాణం కేవలం మంచి ఉద్యోగం, పెరుగుతున్న జీతం కథ మాత్రమే కాదు. ఈ కాలంలో అతను ఉద్యోగం కోల్పోయే షాక్‌ను కూడా ఎదుర్కొన్నాడు. మే 2026లో కంపెనీ ఉద్యోగల తొలగింపు సమయంలో అతను తన ఉద్యోగాన్ని కోల్పోయాడు. అయితే సుమారు రూ. 6 లక్షల అత్యవసర పొదుపు ఆ కష్టకాలంలో అతనికి సహాయపడింది. ఆ తర్వాత, సెప్టెంబర్ 2026లో అతను సుమారు రూ. 50 లక్షల వార్షిక జుజతో కొత్త ఉద్యోగంలో చేరాడు.
బాగా సంపాదించడంతో పాటు, డబ్బు ఆదా చేయడం, తెలివిగా పెట్టుబడి పెట్టడం కష్టకాలానికి సిద్ధంగా ఉండటం ప్రాముఖ్యతను అర్జున్ లైఫ్‌స్టైల్ వివరిస్తుంది. అతని ప్రయాణం, యువ ఉద్యోగ నిపుణులకు డబ్బుకు సంబంధించిన ఏడు ముఖ్యమైన పాఠాలను అందిస్తుంది. 1. మీ మొదటి జీతం మీ భవిష్యత్తును నిర్ణయించనివ్వకండి:
ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, అర్జున్ పర్మార్ మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిన్‌లో ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడు. అతని తండ్రి ఒక చిన్న ఎలక్ట్రికల్ వస్తువుల వ్యాపారాన్ని నడుపుతున్నారు. 2023లో తన చదువు పూర్తి చేసిన తర్వాత అతను టెక్ మహీంద్రాలో సాఫ్ట్‌వేర్ ట్రైనీ, డెవలపర్‌గా ఉద్యోగం సంపాదించాడు. అతని వార్షిక ప్యాకేజీ సుమారుగా రూ. 2.2 లక్షలు కాగా, అతను నెలకు సుమారు రూ. 18,000 జీతం సంపాదించాడు. తన కళాశాల స్నేహితులలో కొందరు అతని కంటే ఎక్కువ సంపాదిస్తున్నప్పటికీ, అతను తన మొదటి జీతం తన భవిష్యత్తును నిర్ణయించేలా అనుమతించలేదు. అతను ప్రతి నెలా తన తల్లిదండ్రులకు సుమారు 5,000 నుండి 7,000 రూపాయలు పంపేవాడు. అంతేకాకుండా, 2023 చివరిలో అతను ఒక ఇండెక్స్ ఫండ్‌లో 5,000 రూపాయలతో తన మొదటి మ్యూచువల్ ఫండ్ ప్రారంభించాడు. 2. ఖర్చులను తగ్గించుకుంటూ ఆదాయాన్ని పెంచుకోవడంపై దృష్టి పెట్టండి:
అర్జున్‌కు అక్టోబర్ 2024లో మొదటి పెద్ద జీతం పెంపు లభించింది. టెక్ మహీంద్రాలో సుమారు 15 నెలలు పనిచేసిన తర్వాత, అతను యాక్సెంచర్‌లో చేరాడు. అక్కడ అతని వార్షిక జీతం సుమారు రూ. 12 లక్షలకు (సుమారు వి1.2 మిలియన్లు) పెరిగింది. అతని నెలసరి స్థూల జీతం సుమారు రూ. 1 లక్షకు (సుమారు వి100,000) చేరుకుంది.
ఈ సమయంలో అతను ఉజ్జయిన్ నుండి బెంగళూరుకు మారాడు. అక్కడ జీవన వ్యయాలు ఎక్కువగా ఉండేవి. అయినప్పటికీ, అతను మొదట్లో ఖరీదైన జీవనశైలికి దూరంగా ఉన్నాడు. అతను తన సహోద్యోగులతో కలిసి ఒక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తూ, తన నెలవారీ ఖర్చులను రూ. 45,000 లోపు ఉంచుకున్నాడు.

ఐపీఎల్‌లో ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. ఆ తర్వాత టీమిండియాకు కెప్టెన్‌గా ప్రమోషన్ కొట్టేస్తాడు..!



భారత క్రికెట్‌లో యువ ఆటగాళ్లకు అవకాశాలపై మాజీ స్టార్ ఆటగాడు యువరాజ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా టీ20ల్లో దూకుడైన బ్యాటింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అభిషేక్ శర్మపై తన నమ్మకాన్ని వెల్లడించాడు. భవిష్యత్‌లో అభిషేక్ నాయకుడిగా ఎదిగే లక్షణాలు ఉన్నాయని యువరాజ్ అభిప్రాయపడ్డాడు. అభిషేక్ శర్మ (ూఎవ్వఅంవ్వవని శాష్ట్రుతీఎఱి) ప్రస్తుతం భారత టీ20 జట్టులో కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. అయితే ఐపీఎల్‌లో మాత్రం ఇప్పటివరకు కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టలేదు. 2026 సీజన్‌లో పాట్ కమిన్స్ (గ్రఫ్ జబఎఎఅం) అందుబాటులో లేని సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇషాన్ కిషన్ కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. దీంతో అభిషేక్ అసంతృప్తిగా ఉన్నాడని, తదుపరి సీజన్‌కు ముందే జట్టు మారే అవకాశం ఉందనే వార్తలు వచ్చాయి.
ఈ నేపథ్యంలో యువరాజ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అభిషేక్‌ను ఇప్పుడే టీమిండియా కెప్టెన్‌గా చూడటం తొందరపాటు నిర్ణయమే అయినా.. అతడిలో నాయకత్వ లక్షణాలుంగా కనిపిస్తున్నాయని యువరాజ్ చెప్పాడుముఖ్యంగా యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ అభిషేక్ ప్రోత్సహిస్తున్న తీరును యువరాజ్ ప్రశంసించాడు. మైదానంలోనే కాకుండా బయట కూడా యువ ఆటగాళ్లకు అండగా నిలుస్తూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాడని చెప్పాడు. సీనియర్ ఆటగాడిగా ఇది మంచి లక్షణమని పేర్కొన్నాడు. టీమిండియాకు భవిష్యత్‌లో కెప్టెన్ కావాలంటే ముందుగా ఐపీఎల్ జట్టుకు నాయకత్వం వహించడం ఉపయోగపడుతుందని యువరాజ్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ కెప్టెన్సీ ద్వారా ఒత్తిడిని ఎదుర్కోవడం, ఆటగాళ్లను నడిపించడం వంటి అనుభవం వస్తుందని చెప్పాడు. అభిషేక్‌కు ఆ అవకాశం దక్కితే భవిష్యత్‌లో భారత్‌కు నాయకత్వం వహించే అవకాశాలు కూడా ఉండొచ్చని సూచించాడు.
అయితే కెప్టెన్ అవుతాడని ఇప్పుడే చెప్పడం కష్టమని యువరాజ్ స్పష్టం చేశాడు. కెప్టెన్సీ దక్కకపోయినా అభిషేక్ గొప్ప వైట్‌బాల్ క్రికెటర్‌గా ఎదుగుతాడని ధీమా వ్యక్తం చేశాడు. ఇదే సమయంలో అభిషేక్‌ను వన్డే జట్టులోకి తీసుకోవాలని యువరాజ్ బలంగా సూచించాడు. 71 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అభిషేక్.. ఇప్పటివరకు భారత్ తరఫున వన్డే అరంగేట్రం చేయలేదు. అయితే విరాట్ కోహ్లీ (ఎఅతీఫ్ ఖశీశ్వశ్రీఅ), రోహిత్ శర్మ (=శీశ్వఙ్ శాష్ట్రుతీఎఱి) వంటి సీనియర్ ఆటగాళ్లు జట్టులో ఉండటంతో పోటీ తీవ్రంగా ఉందని యువరాజ్ అంగీకరించాడు.

భారీగా తగ్గిన జియో రీఛార్జ్ ధరలు.. 147కే అన్‌లిమిటెడ్ కాల్స్




మొబైల్ రీఛార్జ్ చేసుకునే ప్రతిసారీ కాలింగ్‌తో పాటు ఇంటర్నెట్ డేటాకు కూడా కలిపి పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి రావడం సాధారణమైపోయింది. అయితే ఇంట్లో వైఫై ఉన్నవారు, సెకండరీ సిమ్ వాడేవారు, లేదా కేవలం సాధారణ కీప్యాడ్ ఫోన్లు ఉపయోగించే వృద్ధులకు ఈ డైలీ డేటాతో పెద్దగా పనే ఉండదు. డేటా ఉపయోగించకపోయినా దానికోసం అదనంగా ఖర్చు పెట్టాల్సి వస్తుందని బాధపడే కస్టమర్ల కోసం రిలయన్స్ జియో అద్భుతమైన వాయిస్ ఓన్లీ రీఛార్జ్ ప్లాన్‌లను అందుబాటులోకి తెచ్చింది. రూ.147 నుంచి మొదలయ్యే ఈ ప్లాన్ల వివరాలు, వ్యాలిడిటీ, ప్రయోజనాలు ఇప్పుడు తెలుసుకుందాం.
రూ. 147 ప్లాన్‌తక్కువ బడ్జెట్‌లో సిమ్ యాక్టివ్‌గా ఉంచుకుంటూ మాట్లాడాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.
వ్యాలిడిటీ: 22 రోజులు
ప్రయోజనాలు: దేశవ్యాప్తంగా ఏ నెట్‌వర్క్‌కైనా అన్‌లిమిటెడ్ కాల్స్, మొత్తం 300 ఉచిత ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. ఇందులో ఎలాంటి ఇంటర్నెట్ డేటా లభించదు.
రూ. 177 -- రూ. 196 ప్లాన్లు
నెలవారీ ప్లాన్లు కోరుకునే వారి కోసం జియో రెండు బడ్జెట్ ఆప్షన్లను అందిస్తోంది.
రూ. 177 ప్లాన్: 28 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు 300 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి.
రూ. 196 ప్లాన్: సరిగ్గా 30 రోజుల వ్యాలిడిటీని అందిస్తుంది. అన్‌లిమిటెడ్ కాల్స్, 300 ఎస్ఎంఎస్‌లు అందుబాటుల ఉంటాయి.
రూ. 197 ప్లాన్వ్యాలిడిటీ: క్యాలెండర్ మంత్ (నెలలో 30 రోజులున్నా, 31 రోజులున్నా లేదా ఫిబ్రవరిలో 28 రోజులున్నా ఆ నెల మొత్తం వర్తిస్తుంది).ప్రయోజనాలు: అన్‌లిమిటెడ్ కాల్స్, 300 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. తేదీల లెక్కలతో పనిలేకుండా ఒకే తేదీన రీఛార్జ్ చేసుకోవాలనుకు నే వారికి ఇది అనుకూలం.
దీర్ఘకాలిక ప్లాన్లుప్రతి నెలా రీఛార్జ్ చేసుకునే శ్రమ లేకుండా దీర్ఘకాలిక వ్యాలిడిటీ కోరుకునే కస్టమర్ల కోసం కూడా జియో ప్లాన్లు ఉన్నాయి.
రూ. 448 ప్లాన్: సుమారు 3 నెలల వ్యాలిడిటీతో అపరిమిత కాలింగ్ మరియు ఉచిత మెసేజ్‌ల ప్రయోజనాలను అందిస్తుంది.
రూ. 1,748 ప్లాన్: దాదాపు ఏడాది కాలపరిమితి పాటు వ్యాలిడిటీ ఉంటుంది. రోజూ మాట్లాడటానికి మాత్రమే ఫోన్ ఉపయోగించే వారికి ఇది అత్యంత పొదుపైన

ఆ విజయం లక్ కాదు.. విమర్శకులకు బవుమా అదిరిపోయే కౌంటర్



ఆస్ట్రేలియాపై టెస్టు సిరీస్‌ను 2-1తో గెలిచిన దక్షిణాఫ్రికా మరోసారి తన సత్తా చాటింది. ఈ విజయంతో 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ విజయం అదృష్టంతో వచ్చిందంటూ విమర్శించిన వారికి దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు.
టెస్టు క్రికెట్‌లో దక్షిణాఫ్రికా మరోసారి తన బలాన్ని నిరూపించింది. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. కేప్‌టౌన్‌లో జరిగిన మూడో టెస్టులో 176 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. దీంతో గత ఏడాది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై సాధించిన విజయంపై వచ్చిన విమర్శలకు కూడా దక్షిణాఫ్రికాకు సమాధానం దొరికింది. 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడించి తొలి డబ్ల్యూటీసీ టైటిల్‌ను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. లార్డ్స్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. అయితే ఆ విజయం కేవలం అదృష్టంతో వచ్చిందంటూ కొందరు విమర్శలు చేశారు.ఇప్పుడు అదే ఆస్ట్రేలియాతో మూడు టెస్టుల సిరీస్‌ను గెలవడంతో దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా (ఎవఎఖి ధీఖజబఎఖి) ఆ విమర్శలపై స్పందించాడు. సిరీస్‌కు ముందు తమ జట్టును ఫేవరెట్‌గా ఎవరూ భావించి ఉండకపోవచ్చని చెప్పిన బవుమా.. మూడు టెస్టుల్లో తమ ప్రదర్శన విమర్శకులకు సమాధానం ఇచ్చిందని అన్నాడు.దాదాపు 10 నెలల పాటు టెస్టు క్రికెట్‌కు దూరంగా ఉన్న తర్వాత ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడిన దక్షిణాఫ్రికా.. అద్భుతంగా పుంజుకుంది. ఫలితం కంటే మూడు టెస్టుల్లో తమ ఆటతీరే ముఖ్యమని బవుమా పేర్కొన్నాడు. అదే తమకు నమ్మకాన్ని పెంచిందని చెప్పాడు. డబ్ల్యూటీసీ ఫైనల్ విజయం ఫ్లూక్ అని చెప్పిన కొందరికి తమ ప్రదర్శనతో సమాధానం ఇచ్చామని సరదాగా వ్యాఖ్యానించాడు.
ఆస్ట్రేలియాతో జరిగిన ఈ సిరీస్‌ను ఈ శతాబ్దంలో గుర్తుండిపోయే టెస్ట్ సిరీస్‌లలో ఒకటిగా బవుమా అభివర్ణించాడు. దాదాపు 10 నెలల విరామం తర్వాత 15 రోజుల పాటు సాగిన క్రికెట్ ఎంతో ఉత్కంఠగా ఉందని చెప్పాడు.ఇక 2025 డబ్ల్యూటీసీ ఫైనల్‌లో కూడా దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాపై టెస్టు సిరీస్‌ను 2-1తో గెలిచిన దక్షిణాఫ్రికా మరోసారి తన సత్తా చాటింది. ఈ విజయంతో 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ విజయం అదృష్టంతో వచ్చిందంటూ విమర్శించిన వారికి దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు.ఆస్ట్రేలియాపై అద్భుత విజయాన్ని సాధించింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 212 పరుగులకు ఆలౌట్ కాగా.. ప్యాట్ కమిన్స్ (గ్రఫ్ జబఎఎఅం) ఆరు వికెట్లతో దక్షిణాఫ్రికాను 138 పరుగులకే కట్టడి చేశాడు.రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 207 పరుగులు చేయడంతో దక్షిణాఫ్రికా ముందు 282 పరుగుల లక్ష్యం నిలిచింది. ఈ సమయంలో ఐడెన్ మార్క్రమ్ (ూఅఎవఅ మీఖీఎఖీఎ) 136 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. బవుమా కూడా గాయంతో ఇబ్బంది పడుతూ 66 పరుగులు చేశాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో దక్షిణాఫ్రికా 282/5తో లక్ష్యాన్ని ఛేదించి తొలి డబ్ల్యూటీసీ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత అదే ఆస్ట్రేలియాను టెస్ట్ సిరీస్‌లో ఓడించడం ద్వారా దక్షిణాఫ్రికా మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

బ్యాంక్ ఖాతాను వాడకుంటే..మీ డబ్బు ఏమవుతుంది?



ఏదైనా బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్ తెరిచారా? ఉద్యోగ రీత్యా కంపెనీ మారడం, మరో బ్యాంకులో ఖాతా ప్రారంభించడం లేదా ఇతర కారణాలతో పాత ఖాతాను ఉపయోగించడం మానేశారా? అయితే ఈ విషయం తప్పక తెలుసుకోవాలి. రెండేళ్లకు పైగా లావాదేవీలు జరగని సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాను బ్యాంకులు ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణిస్తాయి. అయితే, అలా మారినంత మాత్రాన ఖాతాలోని డబ్బు పోయినట్లు కాదు. ఖాతాను తిరిగి యాక్టివేట్ చేసుకోవడానికి, పదేళ్లుగా క్లెయిమ్ చేయని డిపాజిట్లను తిరిగి పొందడానికి కూడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) నిబంధనలు ఉన్నాయి.ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం, సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాలో రెండేళ్లకు మించి కస్టమర్ లావాదేవీలు జరగకపోతే దాన్ని ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణిస్తారు. కస్టమర్ స్వయంగా చేసిన లావాదేవీలతో పాటు, ఆయన తరఫున మూడో వ్యక్తి చేసిన లావాదేవీలు కూడా ఇందులోకి వస్తాయి. అయితే, బ్యాంకు జమ చేసే వడ్డీ లేదా బ్యాంకు విధించే సర్వీస్ ఛార్జీలను సాధారణంగా కస్టమర్ జరిపిన లావాదేవీలుగా పరిగణించరు. కాబట్టి ఖాతాలో వడ్డీ జమ అవుతోందని మాత్రమే ఖాతా యాక్టివ్‌గా ఉంటుందని భావించకూడదు. ఖాతాను తిరిగి యాక్టివేట్ చేసుకోవడం ఎలా?మీ పాత బ్యాంకు ఖాతాను తిరిగి ఉపయోగించుకోవాలనుకుంటే సంబంధిత బ్యాంకును సంప్రదించాలి. అవసరమైన వివరాలను అప్‌డేట్ చేసి, ఖాతాను యాక్టివేట్ చేయాలని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ సూచనల ప్రకారం, ఇన్‌ఆపరేటివ్ ఖాతాల యాక్టివేషన్ కోసం ఖీజ అప్‌డేట్ సదుపాయాన్ని బ్యాంకులు హోమ్ బ్రాంచ్‌తో పాటు ఇతర బ్రాంచ్‌లలోనూ అందుబాటులో ఉంచాలి. సదుపాయం ఉన్నచోట వీడియో కస్టమర్ ఐడెంటిఫికేషన్ ప్రాసెస్ (ఎ-జఖూ) ద్వారా కూడా ఖీజ అప్‌డేట్ చేసుకునే అవకాశం ఉంటుంది.

పింపుల్స్ రాకుండా ఉండేందుకు ఉదయాన్నే ముఖానికి ఉమ్మి రాస్తా.



హిందీలో అగ్ర హీరోలతో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం హిందీలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. అయితే వెండితెరపై ఎప్పుడూ మెరిసిపోయే నటీనటులకూ మొటిమలు వస్తాయని, తమకు కూడా ఇలాంటి సమస్యలు సాధారణమేనని ఆమె ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. అయితే, ఎంతో మంది సెలబ్రిటీలు ఖరీదైన క్రీములు, ప్రొడక్ట్స్ వాడతారని అందరూ భావిస్తారు. కానీ, తమన్నా తన మొటిమలను తగ్గించుకోవడానికి చెప్పిన ఒక విచిత్రమైన , ఆశ్చర్యకరమైన బ్యూటీ టిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మొటిమలు తగ్గించడానికి తాను ఏ ఉపాయం వాడతారని అడిగినప్పుడు, తమన్నా ఎవరూ ఊహించని విధంగా "ఉపశమనం కోసం ఉమ్మి వాడతాను" అని బదులిచ్చారు. మొదట్లో దీన్ని విన్న హోస్ట్, ఆడియన్స్ ఆశ్చర్యపోయినా, ఆమె మాత్రం తన అనుభవాన్ని ధైర్యంగా పంచుకున్నారు. ఉదయాన్నే నిద్రలేచిన వెంటనే బ్రష్ చేయకముందు నోట్లో ఉండే లాలాజలాన్ని నేరుగా మొటిమలపై రాసుకుంటానని ఆమె తెలిపారు. రాత్రి అంతా నిద్రపోయాక నోటిలో ఉండే సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఆ మొటిమలను త్వరగా ఎండిపోయేలా చేసి మాయం చేస్తాయని ఆమె పేర్కొన్నారు. అయితే, సెలబ్రిటీలు చెప్పే ఇలాంటి విచిత్రమైన హ్యాక్స్ అందరికీ వర్తిస్తాయా అంటే డెర్మటాలజిస్టులు మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వైద్యపరంగా చూస్తే లాలాజలంలో కొన్ని ఎంజైమ్‌లు ఉన్నప్పటికీ, ఇది అందరి చర్మానికి సురక్షితం కాదని, కొన్నిసార్లు చర్మంపై బ్యాక్టీరియా పెరిగి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏదేమైనప్పటికీ, తమన్నా చెప్పిన ఈ విచిత్రమైన బ్యూటీ హ్యాక్ మాత్రం ప్రస్తుతం నెట్టింట నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ ట్రెండింగ్‌లో నిలిచింది. ముంబైకి చెందిన చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ మీసల్ ఖరే మాట్లాడుతూ, ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా వాపును తగ్గించడానికి, అధిక నూనెను సమతుల్యం



మహిళల పట్ల గౌరవం మన ఇంటి నుంచే మొదలవ్వాలి

అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన ఘటన అందరినీ ఆందోళనకు గురి చేసింది. పట్ట పగలే క్లాస్ రూమ్‌లోనే టెన్త్ విద్యార్థినిపై దుండగుడు ఎలక్ట్రిక్ రంపంతో దాడి చేయడంపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనలో తీవ్రంగాయపడ్డ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని అందరూ కోరుకుంటున్నారు. అలాగే నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ దాడి ఘటనపై ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి అనిత తదితరులు స్పందించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం చేయాలని, అలాగే నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక ఈ దాడి ఘటనపై సినీ ప్రముఖులు కూడా స్పందిస్తున్నారు. తాజాగా హీరో మంచు మనోజ్ ఈ దాడిపై స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశాడు.'ఒక తండ్రిగా, రాప్తాడు పాఠశాలలో జరిగిన దాడి నన్ను తీవ్రంగా కలచివేసింది. ఆ ఇద్దరు బాలికలు త్వరగా, పూర్తిగా కోలుకోవాలని, వారి కుటుంబాలకు మనోధైర్యం కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. తన స్నేహితురాలిని కాపాడటానికి ముందుకొచ్చిన ఆ బాలిక అసాధారణమైన ధైర్యాన్ని ప్రదర్శించింది. ప్రాణాలను కాపాడిన వైద్యులకు, అలాగే గ్రీన్ కారిడార్, మెరుగైన చికిత్స కోసం తరలింపును సమన్వయం చేసిన ఏపీ ప్రభుత్వానికి, పోలీసులు, వైద్య బృందాలకు కృతజ్ఞతలు. బాధిత విద్యార్థుల కోసం 20 మంది మానసిక ఆరోగ్య కౌన్సిలర్లను నియమించడం సంతోషంగా ఉంది. ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన ప్రతి బిడ్డకు, ఉపాధ్యాయునికి కుటుంబానికి ఫుల్ సపోర్ట్ అందేలా దయచేసి చూడండి'.

మెగా డాటర్ నిహారిక కొత్త సినిమా.



టైటిల్ చాలా కొత్తగా ఉందిగా.. హీరో ఎవరంటే?నిహారిక కొణిదెల పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, మాక్సిమం సిటీ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం 'పాకెట్ రాకెట్స్'. ఈ సినిమాకు రుద్ర అత్రి దర్శకత్వం వహించనున్నారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీలో త్రినాథ్ వర్మ (కమిటీ కుర్రోళ్ళు ఫేమ్) , నిర్మల్ (డెబ్యూ) హీరోలుగా... శ్రియా కొంతం (శుభం ఫేమ్) హీరోయిన్‌గా నటిస్తున్నారు. జేడీ చక్రవర్తి ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. గ్యాబ్లింగ్ చుట్టూ తిరిగే ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌ని, కాన్సెప్ట్ పోస్టర్‌ని బుధవారం నాడు రివీల్ చేశారు. విదేశాల్లో చదువుకోవాలని అనుకునే ఓ కుర్రాడు, ఆ కలను సాకారం చేసుకునేందుకు గ్యాబ్లింగ్‌లోకి దిగడం, ఆ తర్వాత ఆ కుర్రాడి జీవితంలో ఎదురైన పరిస్థితుల్ని 'పాకెట్ రాకెట్స్'లో ఎంతో ఆసక్తికరంగా చూపించబోతోన్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలయ్యాయి. త్వరలో టీజర్, రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.ఈ చిత్రానికి ఎదురోలు రాజు కెమెరామెన్‌గా, అన్వల్ అలీ ఎడిటర్‌గా వర్క్ చేయనున్నారు. ఈ మూవీకి గ్యానీ సంగీతాన్ని అందించనున్నారు. త్వరలోనే ఈ సినిమాకి సంబంధించిన ఇతర వివరాల్ని ప్రకటించనున్నారు. ఈ సినిమాలో త్రినాథ్ వర్మ (కమిటీ కుర్రోళ్లు ఫేమ్), శ్రియా కొంతం (శుభం ఫేమ్), నిర్మల్ (డెబ్యూ హీరో), జేడీ చక్రవర్తి, శ్రీనివాస్ అవసరాల, శ్రీనివాస్ వడ్లమాని, కిరిటీ దామరాజు తదితరులు నటిస్తున్నారు.

సీతగా సాయి పల్లవి.. రెమ్యునరేషన్ తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..



సినీ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక సాయి పల్లవి. గ్లామర్ పాత్రల కంటే నటనకు ప్రాధాన్యతనిస్తూ వరుస సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా తన సహజమైన నటన, డ్యాన్స్‌తో తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరైంది. ఇప్పుడు ఈ నేచురల్ బ్యూటీ బాలీవుడ్‌లోనూ భారీ ప్రాజెక్టులో భాగమైంది. దర్శకుడు నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణం'లో సీతమ్మ పాత్రను పోషిస్తోంది. అయితే ఈ సినిమా కోసం సాయి పల్లవి తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. భారతీయ ఇతిహాసం రామాయణం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో సాయి పల్లవి సీతాదేవి పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, గ్లింప్స్‌తో ఆమె పాత్రపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమాలో రాముడిగా బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా, రావణుడిగా కన్నడ స్టార్ యశ్ కనిపించనున్నాడు. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు.భారీ తారాగణంతో ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు. ఈ సినిమా కోసం సాయి పల్లవి తీసుకుంటున్న పారితోషికం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజా మీడియా కథనాల ప్రకారం.. రెండు భాగాలకు కలిపి ఆమెకు సుమారు రూ.12 కోట్ల పారితోషికం అందుతున్నట్లు సమాచారం. అంటే ఒక్కో భాగానికి దాదాపు రూ.6 కోట్లు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. సాయి పల్లవి పారితోషికంపై సోషల్ మీడియాలో, బాలీవుడ్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. అయితే చిత్ర నిర్మాతలు కానీ, సాయి పల్లవి కానీ ఇప్పటివరకు ఈ రెమ్యునరేషన్ వివరాలను అధికారికంగా వెల్లడించలేదు.గ్లామర్ పాత్రల కంటే కథకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను సంపాదించుకుంది. 'ఫిదా' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైన సాయి పల్లవి.. ఆ తర్వాత 'పడి పడి లేచే మనసు', 'లవ్ స్టోరీ', 'శ్యామ్ సింగ రాయ్' వంటి చిత్రాలతో తన నటనను నిరూపించుకుంది. ప్రతి సినిమాలోనూ విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ అభిమానులను పెంచుకుంది. ఇటీవల

మొదలైన రామ్ చరణ్, సుకుమార్ సినిమా.



. =జ17 ప్రాజెక్టుకు క్లాప్ కొట్టిన మెగాస్టార్ చిరంజీవి.. టాలీవుడ్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన రంగస్థలం ఏ స్థాయిలో హిట్టయ్యిందో చెప్పక్కర్లేదు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ఇందులో సమంత కథానాయికగా నటించగా జగపతి బాబూ ప్రతి నాయకుడిగా కనిపించారు. ఇక ఈ సినిమా తర్వాత ఇప్పుడు ఈ సూపర్ హిట్ కాంబో మరోసారి రిపీట్ కాబోతుంది. వీరిద్దరి కాంబోలో వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ '=జ 17'. ఇటీవల ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించగా.. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించలేదు. తాజాగా ఈ మూవీ నవంబర్ 1న పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. బాక్సాఫీస్ వద్ద ఇండస్ట్రీ హిట్ మూవీగా నిలిచిన 'రంగస్థలం' తర్వాత ఈ క్రేజీ కాంబో మరోసారి రిపీట్ అవుతుండటంతో సినీ వర్గాల్లో , అభిమానులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎక్కువ మంది చదివినవి : : 90% హిట్లు ముందే ఊహిస్తా.. కానీ ఎన్టీఆర్ సినిమాల విషయంలో సీన్ రివర్స్ అయింది.. ఎడిటర్ మార్తాండ్ కె. పూజా కార్యక్రమానికి చిత్ర యూనిట్ సభ్యులు, ప్రముఖ నిర్మాతలు హాజరయ్యారు. అలాగే ముఖ్య అతిథిగా చిరంజీవి విచ్చేశారు. చిత్రయూనిట్ శుభ ముహూర్తాన క్లాప్ కొట్టి ప్రాజెక్టును లాంఛనంగా పట్టాలెక్కించారు. ఈ సినిమా లాంచ్‌కు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. రామ్ చరణ్ -- సుకుమార్ కలయికలో సినిమా అంటేనే అంచనాలు తారాస్థాయిలో ఉంటాయి. 'రంగస్థలం' వెంకటేష్‌హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగిన ఈ

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.